# పాఠం 3

# నమ్మక ద్రోహంలోనూ ప్రేమించడం

## (హోషేయ 3)

హోషేయ యొక్క వివాహ అనుభవాలు 3వ అధ్యాయంతో ముగిస్తాయి.

### దేవుని వేడుకోలు నిజజీవితంలో చూపించబడడం (3:1-3)

> [1]మరియు యెహోవా వాక్కు నాకు సెలవిచ్చినదేమనగా – ఇశ్రాయేలీయులు ద్రాక్షపండ్ల అడలను కోరి యితర దేవతలను పూజించినను యెహోవా వారిని ప్రేమించినట్లు, దాని ప్రియునికి ఇష్టురాలై వ్యభిచారిణియగు దాని యొద్దకు నీవు పోయి దానిని ప్రేమించుము.

1:9లో ఆగిపోయిన హోషేయ యొక్క వృత్తాంతం 3:1లో మరలా కనబడుతుంది. దేవుడు హోషేయతో ఇలా చెప్తున్నాడు – "ప్రియునికి ఇష్టురాలై వ్యభిచారిణియగు దాని యొద్దకు పోయి దానిని ప్రేమించుము" (3:1). హోషేయకు సంతానం కలిగిన తరువాత ఏం జరిగింది? గోమెరు[1] తన భర్తయైన హోషేయ[2] చేత "ప్రేమించ బడినా" కూడ ఆమె వ్యభిచారిణి అయింది. గోమెరుకు కలిగిన రెండవ, మూడవ సంతానం వేరొకరి ద్వారా కలిగి యుంటారని లేదా వేర్వేరు వ్యక్తులై యుంటారని కొంతమంది అనుకుంటారు.[3] అయితే ఆమె తన భర్తను వదిలివేసింది (ముగ్గురు పిల్లలను కూడ అయ్యుండవచ్చు) మరియు వ్యభిచారంలో దిగింది. వ్యభిచారిణిగా తన పాత జీవితంలోకి తిరిగి వెళ్ళింది.[4] దానివలన ఆమె వేరొకరికి దాసి అయింది (3:2).[5]

గోమెరును తిరిగి తన భార్యగా చేసుకోమని దేవుడు హోషేయకు చెప్పినప్పుడు, అలా చేయడం ద్వారా హోషేయ ఇశ్రాయేలు పట్ల దేవునికున్న ప్రేమను ఉదాహరణంగా చూపిస్తున్నాడు. ఇశ్రాయేలీయులు అన్యదేవతల వద్దకు వెళ్ళిపోయినా, విగ్రహాలకు అర్పించేందుకు ద్రాక్షపండ్ల అడలను కోరినా దేవుడు వారిని ఇంకనూ ప్రేమిస్తున్నాడు (3:1).[6] మొదట హోషేయ ఒక వేశ్యను వివాహమాడడం అన్నది ఇశ్రాయేలీయులకు ఒక పాఠంగా ఉంటుంది. అతడ్ని విడిచి తిరిగి వ్యభిచారంలోకి వెళ్ళిపోయిన భార్యను తిరిగితెచ్చుకోవడం ఎంతో అర్థవంత పాఠంగా ఉంటుంది.

> [2]కాగా నేను పదునయిదు తులముల వెండియు ఏదుము యవలను తీసికొని దానిని కొని ఆమెతో ఇట్లంటిని.

గోమెరును తిరిగి తెచ్చుకునేందుకు హోషేయ పదునయిదు తులముల వెండి, ఆహారోత్పత్తులు అయిన ఏదుము యవలను ఇవ్వాల్సి వచ్చింది. గోమెరుకు చెల్లించిన మొత్తం ముప్పది తులముల వెండి యంత ఖరీదు కావచ్చు. ఇది ఒక బానిస వెల (నిర్గమకాండము 21:32).[7] కొంతమంది వ్యాఖ్యానకర్తలు దీనితో విభేదిస్తూ, చెల్లించబడిన మొత్తము సాధారణ బానిస వెలయని, దీన్ని బట్టి గోమెరు వెల విలువలేనిదిగా చెప్పారు.[8]

హోషేయ వెల చెల్లించాడు అంటే, ఆమె మరొకరికి బానిసగా ఉందన్నది సత్యము.

> [3]ఆమెతో ఇట్లంటిని – చాల దినములు నా పక్షమున నిలచియుండి యే పురుషుని కూడకయు వ్యభిచారము చేయకయు నీవుండవలెను. నీ యెడల నేనును ఆలాగుందును.

ఆతడామె నిమిత్తము వెల చెల్లించిన తరువాత, హోషేయ గోమెరును ఇంటికి తీసికొనివెళ్లాడు. "చాలా దినములు" ఉండమని ఆమెను ఆదేశించాడు. ఆ సమయమంతా ఆమె అతనికి నమ్మకంగా ఉండాలని; "వ్యభిచరించక" ఉండవలనని, అంతమాత్రమే కాక, యే "పురుషుని కూడకయు" ఉండవలెను మరియు హోషేయ "నేను కూడ నీ యెడల ఆలాగే ఉందును" అని అంటున్నాడు. NRSV (3:3బి)ని ఇలా చెప్తుంది, "నీవు ఏ మనుష్యునితో శారీరక సంబంధం ఏర్పరచుకోకూడదు. నేను నీ యెడల అలాగే ఉంటాను." దీన్ని బట్టి గోమెరు కొద్దికాలం పాటు వివాహ సంబంధ హక్కులను తిరస్కరించిందని, ఇశ్రాయేలు విషయంలోనైతే, "చాల దినములు రాజులేకయే అధిపతులు లేకయు యుంటుందని" అర్థమవుతుంది (3:4).[9]

## ఇశ్రాయేలు యొక్క భవిష్యత్తు (3:4, 5)

> [4]నిశ్చయముగా ఇశ్రాయేలీయులు చాల దినములు రాజు లేకయు అధిపతి లేకయు బలినర్పింపక నుందురు. దేవతాస్తంభమును గాని ఏఫోదును గాని గృహ దేవతలను గాని యుంచుకొనకుందురు. [5]తరువాత ఇశ్రాయేలీయులు తిరిగివచ్చి తమ దేవుడైన యెహోవా యొద్దను తమ రాజైన దావీదు నొద్దను విచారణ చేయుదురు. ఈ దినముల అంతమందు వారు భయభక్తులు కలిగి యెహోవా అనుగ్రహము నొందుటకై ఆయన యొద్దకు వత్తురు.

గోమెరుతో హోషేయకున్న అనుభవం ఇశ్రాయేలుకు సూచనగా ఉందని అధ్యాయం చివర్లో కనబడుతుంది. దేవుని ప్రజలు "చాల దినములు రాజు గాని అధిపతి గాని లేక యుంటారు." అంటే, వారికి రాజకీయ నాయకులు ఉండరు. అలాగే "బలులు, దేవతా స్తంభములు, ఏఫోదు లేకుండా" యుంటారు. "బలులు" అనేవి యెహోవాకు అర్పించే బలులుగా కనబడుతున్నా, దేవతాస్తంభములు అనేవి అన్యదేవతారాధనకు సంబంధించినవి. అలాగే, కొంతకాలంపాటు ఇశ్రాయేలుకు "ఏఫోదు" కూడా ఉండదు. ఇశ్రాయేలు ప్రధాన యాజకుడు ఏఫోదును ధరిస్తాడు. ఇందులో ఊరీము, తుమ్మీము ఉంటాయి. అవి దేవుని చిత్తాన్ని తెలియజేస్తాయి (నిర్గమకాండము 28:30; 1 సమూయేలు 28:6; 30:7, 8). మరోవిధంగా, చెప్పాలంటే శిక్షాకాలంలో దేవుడు తన ప్రజలకు అందుబాటులో ఉండనుద్దేశించలేదు. అంతేగాకుండా, ఇశ్రాయేలీయులకు "గృహదేవతలు" కూడ ఉండవు (3:4). చెప్పబడిన కాలంలో, ఇశ్రాయేలుకు నాయకులు ఉండరు, మత సంబంధ కార్యాలు ఉండవు, వారి మార్గనిర్దేశం నిమిత్తం దేవుని సూచనలు గాని గృహదేవతల నడిపింపు ఉండదు. డేవిడ్ అలిన్ హెబర్డ్ ప్రకారం, "ఈ అనుభవాన్ని చెర అని పిలవడం ఎంతో ఉత్తమం (హోషేయ హెచ్చరిక ప్రకారం, ఉదా., 8:13; 9:3, 6; 11:5)."[10]

అయితే కొంతకాలం తరువాత, దేశం "దేవుని యొద్దకు తిరిగి వస్తుంది" "భయభక్తులతో" ఆయన్ని ఆశ్రయిస్తుంది. "ఈ దినముల అంతమందు" దేవుని అనుగ్రహాన్ని వారు పొందుతారు. (3:5). ఈ వాక్యం హోషేయ 2లోని దేవుని సంకల్పాన్ని తెలియజేస్తుంది: దేవుని ప్రజలు

ఆయన యొద్దకు తిరిగి వచ్చేలా దేవుడు వారిని శిక్షించాడు. వారు తిరిగివచ్చినప్పుడు వారు ఆశీర్వదింపబడుతారు.

వాక్యం యొక్క ప్రాథమిక అర్థం స్పష్టంగా ఉన్నాగాని దాని నెరవేర్పు విషయంలో కొన్ని ప్రశ్నలు తలెత్తుతాయి. ఇశ్రాయేలీయులు రాజు లేకుండా, మత సంబంధ ఆచారాలు లేకుండా ఉండేకాలం అష్షూరీయుల చెరకాలం అన్న విషయం స్పష్టమే అయినా, దేశం యొక్క శిక్షాకాలం ఎప్పటితో ముగిసిందనేది మాత్రం అస్పష్టం. ఇందుకు రెండు పరిశీలనలను యోచించవచ్చు.[11]

పరిశీలన #1. ఇశ్రాయేలు "రాజు లేకుండ, అధిపతి లేకుండా" యుండు కాలము దాదాపు ఏడువందల సంవత్సరాల కాలం అని కొంతమంది వ్యాఖ్యానకర్తలు చెప్తున్నారు. అంటే, ఇది మెస్సీయ ఆగమనం అనగా యేసుక్రీస్తు ఆగమనం వరకు కొనసాగిందని చెప్తున్నారు. తరువాత, "అంత్యదినములయందు" (మెస్సీయ కాలంతో) ఇశ్రాయేలు శేష ప్రజలు అనగా దావీదు వంశస్తులు మెస్సీయ, క్రీస్తు వైపు తిరిగారు.[12] ఒకవేళ ఈ వ్యాఖ్యానం సరియైనదైతే, "ఇశ్రాయేలు కుమారులు" అనగా మెస్సీయ నొద్దకు వచ్చి ఆశీర్వదింపబడినవారు. బహుశా ఇది "ఆత్మీయ ఇశ్రాయేలు" అనగా – క్రీస్తు ద్వారా రక్షణలోకి వచ్చిన యూదలు అన్యులైనవారిని సూచించవచ్చు.

పరిశీలన #2. మరో పరిశీలన ఏమంటే, "రాజు లేదా అధిపతులు," "బలులు లేదా దేవతా స్తంభములు," "ఏఫోదు లేదా గృహదేవతలు" లేని కాలం రెండు రాజ్యాలు చెరలోనున్న కాలం. తరువాత యూదులు తిరిగి దేవుని యొద్దకు, తమ స్వదేశానికి తిరిగివచ్చారు. ఒక వేళ దీని అర్థం ఇదే అయితే, ఇశ్రాయేలీయులు "తమ రాజైన దావీదు నొద్దకు" అనగా దేవుని యొద్దకు తిరిగి వచ్చి దైవిక నాయకులను పొందుకున్నారు. దావీదు విషయమైన వాగ్దానం విషయంలో హబ్బర్డ్ ఇలా వ్రాస్తున్నాడు:

> *దావీదును తమ రాజుగా* పేర్కొనడం హోషేయ నేపథ్యాన్ని బట్టి ఎన్నో ఆలోచనలు చేయవచ్చు: (1) ఒకరి నాయకత్వంలోనే రెండు రాజ్యాలు ఏకమవడం (*cf.* 1:11); (2) రాజ్య అస్థిరత విధానంలో తీవ్ర మార్పులు రావడం (7:3–7; 8:4; 10:3); (3) తమ రాజకీయ అనిశ్చితికి కారణమైన ఇతర రాజ్యాలతో సంబంధాలను తిరస్కరించడం (7:8–9, 11, 16); మరియు (4) దేవుడు దావీదుకు వాగ్దానం చేసిన నిబంధన యరొబాము కాలంలో త్రోసిపుచ్చబడినా, దాన్ని కొనసాగించడం.[13]

ఈ వ్యాఖ్యానం ప్రకారం, "అంత్య దినములు" అనేవి దేవుడు తన ప్రజలను ఆశీర్వదించు అస్పష్ట భవిష్యద్ కాలాన్ని సూచిస్తున్నాయి.

## ముగింపు

హోషేయ, గోమెరుల సంబంధం ద్వారా దేవుడు తన ఇశ్రాయేలు ప్రజలకు నేర్పించే ప్రాథమిక పాఠం ఏమంటే, ఆ ప్రజలు ఆయనకు విద్రోహులై యున్నప్పటికీ దేవుడు ఇశ్రాయేలును ప్రేమించాడు. హోషేయ మొదటిసారి వివాహం చేసుకున్నది ఒక వేశ్యని. అలాగే ఇశ్రాయేలు కూడా దేవుడు తనతో వ్యవహరిస్తున్నప్పటి నుండి అపనమ్మకంగానే ఉంది. తరువాత హోషేయ గోమెరును వివాహమాడిన తరువాత ఆమె నమ్మక ద్రోహం చేసింది. అయినప్పటికి, హోషేయ ఆమెను తన భార్యగా అంగీకరించాడు. ఇశ్రాయేలు కూడ

అన్యదేవతలను ఆరాధిస్తూ దేవునికి ద్రోహం చేసినా దేవుడామెను ఇంకనూ ప్రేమించాడు. ఈ సందేశాన్ని విన్న ప్రజలు దేవుడింకనూ తమను ప్రేమిస్తున్నాడన్న విషయాన్ని తెలుసుకుని ఆనందించి తమ దేవుని యొద్దకు రాగలరు.

అయతే, హోషేయ ద్వారా దేవుడిచ్చిన సందేశం ఏమనగా– ఇశ్రాయేలు "వ్యభిచారం బట్టి" దేశం చెరలోనికి వెళ్ళుతుంది.

## అన్వయింపు
## హోషేయ 3

### ప్రజల పాపము మరియు దేవుని పరిశుద్ధత (3:5)

ఒక పాపి దేవున్ని ఎలా సమీపించాలి? ఇశ్రాయేలీయులు "భయభక్తులు కలిగి యెహోవా అనుగ్రహము నొందుటకై ఆయన యొద్దకు వత్తురు" (3:5) అని హోషేయ చెప్పిన రీతిగానే రావాలి. వారి "భయభక్తులు" అనేది వారు రెండు విషయాలను ఎరిగియున్నారని చెప్తుంది: (1) వారి పాపం మరియు వారి అయోగ్యత (2) దేవుని పరిశుద్ధత. ఒక వ్యక్తి ఈ రెండు విషయాలను గుర్తెరిగినప్పుడు, అతడు నశించిపోవాల్సిన వాడే అయినా దేవుడతడిని రక్షించేందుకు వేడుకుంటూ "భయభక్తులతో" దేవున్ని సమీపిస్తాడు.

ప్రజలు రక్షింపబడకుండా ఏది ఈనాడు ఆటంకపరుస్తుంది? ఒక కారణమేమంటే, వారు "భయభక్తులు" కలిగియుండేందుకు సముఖంగా ఉండకపోవడం. అనేక మంది తప్పు చేసామని పాపులమని ఒప్పుకునేందుకు వారి గర్వం అడ్డుపడుతుంది. "దేవా, నువ్వు నాకు చాలా ఇస్తే నేను కొన్ని పనులు చేస్తాను" అన్న ఒప్పందంతో వారు దేవుని వద్దకు వస్తారు. అయితే వారు రక్షణ నొందేందుకు అర్హులం కాదని, పాపాన్ని ఖండించే పరిశుద్ధ దేవుని మనస్తాపానికి కారణమయ్యాయని దేవుని ఎదుట సాగిలపడేందుకు వారు ఒప్పుకోరు.

ఒక వ్యక్తికి ఇలాంటి భావన లేకుంటే, "దేవుని యొద్దకు భయభక్తులతో" రాకుంటే అతడు రక్షింపబడలేదు. క్రైస్తవుడు కాని వానికి, "భయభక్తులతో రావడం" అంటే, క్రీస్తునందలి విశ్వాసాన్ని ఒప్పుకోవడం, పాపాన్ని ఒప్పుకోనేందుకు పశ్చాత్తాపపడడం, దయ, కృప నిమిత్తం వేడుకుంటూ బాప్తిస్మం పొందడం.

---

సూచనలు

[1]గోమెరు పేరు 3వ అధ్యాయంలో లేకపోయినా, హోషేయ "ప్రేమించిన" వ్యక్తి ఆమే. దేవుడు "తిరిగివెళ్ళి" (తెలుగులో ఈ మాటలేదు) అని అన్నాడు అంటే హోషేయ ఇదివరకు చేసిన పనినే మరలా చేయమని దేవుడు అన్నాడు. హోషేయ ఈమెను ఒకసారి వివాహమాడగా, మరొమారు వివాహమాడమని దేవుడు హోషేయకు చెప్పాడు. 3వ అధ్యాయంలో చెప్పబడింది గోమెరు అని బలపర్చే వాదన కోసం చూడండి, Leon J. Wood, "Hosea," in *The Expositor's Bible Commentary,* vol. 7, *Daniel-Minor Prophets,* ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1985), 182. [2]కొంతమంది దీన్ని వేరుగా అర్థం చేసుకుంటారు, "భర్త" అన్నపదం ప్రియుడుగా తర్జుమా చేయబడింది కనుక ఈ ప్రియుడు గోమెరుకు సన్నిహితుడు, భాగస్వామి అని అనగా తన వాంఛను తీర్చుకున్న ఆమె ప్రేమికుడు అంటారు, ఈ పదం యొక్క అర్థం చూస్తే, హోషేయ/గోమెరు మరియు దేవుడు, ఇశ్రాయేలుకు సరిపోతుంది. [3]మొదటి సంతాన విషయంలో "ఆమె అతనికొక కుమారుని కనెను" (1:3) అని వ్రాయబడగా, మిగతా ఇద్దరి విషయమై "ఆమె మరలా గర్భవతియై కుమార్తెను కనెను" (1:6) "తల్లి గర్భవతియై కుమారుని కనినప్పుడు" (1:9)

అని వ్రాయబడింది. [4]హోషేయ గోమెరును వివాహం చేసుకునే సరికే ఆమె వేశ్యయని కొంతమంది భావిస్తుంటారు. [5]గోమెరు "వ్యభిచార బానిసత్వంలో పడిపోయింది" అని ఒక వ్యాఖ్యానకర్త చేప్పాడు. (K. Owen White, *Studies in Hosea: God's Incomparable Love* [Nashville: Convention Press, 1957], 25.) [6]అటువంటివి విగ్రహారాధనను గూర్చి యిర్మీయా 7:18 మరియు ప్రస్తావించబడింది 44:19. [7]James Burton Coffman, *Commentary on the Minor Prophets*, vol. 2, *Hosea, Obadiah, and Micah,* rev. ed. (Austin, Tex.: Firm Foundation Publishing House, 1986), 57. [8]Charles L. Feinberg, *The Minor Prophets* (Chicago: Moody Press, 1990), 24-25; Wood, 181. [9]ఈ కాలం గోమెరు యొక్క విశ్వాస్యత, శోధనను ఎదురించడం వంటి వాటికి పరిక్ష కాలం. హోమేర్ హైలే ఇలా వ్రాస్తున్నాడు, "ఆమె అతని కొరకైన భార్య అని నిరూపించుకోకుంటే, అతడు ఆమెనిమిత్తమేనని నిరూపించుకోకుంటే, వారి మధ్య వైవాహిక బంధం లేనట్లే" (Homer Hailey, *A Commentary on the Minor Prophets* [Grand Rapids, Mich.: Baker Book House, 1972], 146). [10]David Allan Hubbard, *Hosea: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1989), 94.

[11]ఎక్కువమంది ప్రిమిల్లేనియలిస్టులు అనగా ముందే వెయ్యేండ్ల పాలనను నమ్మేవారు, మూడవ పరిశీలనను ప్రతిపాదిస్తారు. వీరి ప్రకారం. అంత్యదినాల్లో, ఇశ్రాయేలు దావీదును తమ రాజుగా చూస్తుంది అంటే, ఇది రాబోవు వెయ్యేండ్ల పాలనను సూచిస్తుంది అప్పుడు యూదలందరు క్రీస్తువైపు తిరుగుతారు. (Feinberg, 26-27.) [12]హోషేయ 3:5 క్రీస్తు యొక్క మొదటి రాకతో నెరవేరిందని హైలీ ప్రతిపాదిస్తున్నాడు. "అంత్య దినాలు" అనేది ప్రస్తుత పరిస్థితులకు నిరీక్షణ వాగ్దానంగా ఉందని చెప్తున్నాడు. (Hailey, 146.) దావీదు అనేది మెస్సీయకు పూర్వీకుడు అన్న వాదం కొంతమంది యూదా వ్యాఖ్యాతలు దీన్ని మెస్సీయా వాక్యంగా చెప్పడంతో బలపడింది. (Paul T. Butler, *The Minor Prophets of the Decline-Obadiah, Joel, Jonah, Amos, Hosea,* Bible Study Textbook Series [Joplin, Mo.: College Press, 1968], 465.) [13]Hubbard, 94-95.